# కన్నీళ్లు పెట్టించిన ఏసు సిలువ మార్గం


కాజీపేట సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో సిలువ మార్గం ప్రదర్శన


మడికొండ: స్టేషన్ పెండ్యాలలో సిలువ యాత్ర


హసన్‌పర్తి: సిలువ యాత్రలో కార్పొరేటర్ దివ్యారాణి


ఫాతిమా చర్చిలో గుడ్‌ఫ్రైడేలో పాల్గొన్న క్రైస్తవులు


కాజీపేట అర్బన్: రాజీవ్‌గృహకల్ప సముదాయంలో..

కాజీపేట: నగర వ్యాప్తంగా గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. కాజీపేట పట్టణంలోని సెయింట్ ఆన్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన క్రీస్తు సిలువధారణ ప్రదర్శన చూపరులతో కంటతడి పెట్టించింది. క్రీస్తు వేషధారణలోని వ్యక్తి సిలువను మోస్తూ సిలువ మార్గంలో పయనించారు. లోక కల్యాణార్థం ప్రాణాత్యాగం చేసిన ఏసుప్రభువు శ్రమలను వివరిస్తూ చూపిన నాటకం పలువురి హృదయాలను కలిచివేసింది.

**ఫాతిమా చర్చిలో గుడ్ ఫ్రైడే**

కాజీపేట రూరల్: సర్వ మానవాళి కోసం ఏసు క్రీస్తు పవిత్ర సిలువ యాగం చెందాడని, సిలువలో క్రీస్తు చిందించిన రక్తంతోనే మానవాళికి విమోచనం కలిగిందని ఫాతిమా కేథడ్రల్ చర్చి విచారణ గురువు ఫాదర్ కాసుమరెడ్డి అన్నారు. కాజీపేట ఫాతిమానగర్ కేథడ్రల్ చర్చి ప్రాంగణంలో.. క్రైస్తవులు గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.

**జీవధార చర్చిలో..**

మడికొండ: 46వ డివిజన్ స్టేషన్ పెండ్యాలలోని జీవధార చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ముందుగా చర్చిలో ప్రార్థనలు నిర్వహించిన అనంతరం గ్రామంలో సిలువ యాత్రను కొనసాగించారు. చర్చి డైరెక్టర్ రెవ ఫాదర్ జార్జి, విచారణ గురువు అనిల్‌కుమార్, సంఘపెద్దలు సంద్ర కుమారస్వామి, మునిగాల రత్నాకర్ ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామం వరకు నిర్వహించిన సిలువ మార్గంలో క్రిస్టియన్లు పాల్గొన్నారు.

**హసన్‌పర్తిలో..**

హసన్‌పర్తి: మండలంలో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవన్నపేట, కోమటిపల్లి, భీమారం, వంగపహాడ్ గ్రామాల్లో సిలువ యాత్ర నిర్వహించారు.

**కడిపికొండలో..**

కాజీపేట అర్బన్: కాజీపేట మండలం కడిపికొండ గ్రామంలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలోని కల్వరి ప్రేమ ప్రార్థన మందిరం రెవరెండ్ పాస్టర్ బొందుగుల కరుణాకర్ ఆధ్వర్యంలో గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఏసుమార్గం అనుసరణీయమని బోధిస్తూ రాజీవ్ గృహకల్ప సముదాయం, ఇందిరమ్మకాలనీలో ఏసు సిలువతో ర్యాలీ చేపట్టి గుడ్‌ఫ్రైడే విశిష్టతను వివరిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# ముగిసిన 'ఎర్రగట్టు' బ్రహ్మోత్సవాలు


దర్శనానికి బారులుదీరిన భక్తులు


హసన్‌పర్తికి తిరిగి పయనమైన దేవతామూర్తులు

- ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు
- నేడు హుండీ లెక్కింపు

హసన్‌పర్తి: ఎర్రగట్టు వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. హోలీ పండుగ నుంచి ఐదు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం దేవతామూర్తులను రథాలపై ప్రతిష్ఠించి ఎర్రగట్టు దేవాలయం నుంచి భారీ ప్రదర్శనగా ఆయా గ్రామాలకు తిరిగి చేర్చారు. చివరి రోజు కూడా ఆలయంలో భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించింది. ఉదయం నుంచే స్వాముల వారి దర్శనం కోసం భక్తులు బారులుదీరారు. వేడుకలను పురస్కరించుకుని విశ్వక్సేన ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**ప్రత్యేక పూజలు**

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. నగర మేయర్ గుండు సుధారాణి స్వాముల వారిని దర్శించుకుని మొక్కులు సమర్పించారు.


అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

పూజా కార్యక్రమంలో ఈఓ కిషన్‌రావు, ధర్మకర్తలు ఆరెల్లి వెంకటస్వామి, వింజమూరి రమణ, నరోత్తం రెడ్డి, కనపర్తి రాజు, సంగాల ప్రశాంత్, పెద్దమ్మ సురేష్, శ్రీనాథ్, శైలజ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పింగిలి వెంకట్రామ్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి శేఖర్‌రావు, మాజీ వార్డు సభ్యుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేడు హుండీ లెక్కింపు**

ఎర్రగట్టు వేంకటేశ్వస్వామి జాతర హుండీ లెక్కించనున్నట్లు ఆలయ ఈఓ కిషన్‌రావు తెలిపారు. శనివారం ఉదయం 10 గంటలకు హుండీ లెక్కింపు కార్యక్రమం మొదలవుతుందని వివరించారు.

## క్లుప్తంగా

### నేడు నీటి సరఫరా బంద్

వరంగల్ అర్బన్: హనుమకొండ నయీంనగర్ నాలా ఇంటర్ కనెక్షన్ పనులు కొనసాగుతున్నందున కేయూసీ ఫిల్టర్‌బెడ్ పరిధి ప్రాంతాల్లో నేడు(శనివారం) నీటి సరఫరా నిలిపివేయనున్నట్లు బల్దియా ఈఈ బీఎల్ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నయీంనగర్ నాలా వద్ద రోడ్డు విస్తరణ పనులకు అనుగుణంగా పైపులైన్ ఇంటర్ కనెక్షన్ మార్పులు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో కేయూసీ ఫిల్టర్ బెడ్ పరిధి ప్రాంతాలైన పబ్లిక్ గార్డెన్ ఏరియా, గుడిబండల్ ప్రాంతం కొత్తూరు జెండా, మచిలీబజార్, బ్రాహ్మణవాడ, హనుమకొండ చౌరస్తా, పద్మాక్షి కాలనీ, యాదవనగర్, విద్యారణ్యపురి, హసన్‌పర్తి, భీమారం, చింతగట్టు, ముచ్చర్ల, పలివేల్పుల, వంగపహాడ్, గుండ్ల సింగారం, పైడిపల్లి, గోపాలపురం, కేయూసీ జంక్షన్ ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని పేర్కొన్నారు.

### ఫోన్ ట్యాపింగ్‌పై దర్యాప్తు చేయించాలి

హన్మకొండ: గత ప్రభుత్వం హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్‌పై ఉన్నత స్థాయి దర్యాప్తు సంస్థలైన సీబీఐ, ఈడీలతో దర్యాప్తు చేయించాలని తెలంగాణ ఉద్యమకారుల కమిటీ రాష్ట్ర చైర్మన్, ప్రముఖ సామాజిక ఆర్థిక రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ సూచించారు. హనుమకొండ బాలసముద్రంలోని స్వగృహంలో విలేకరులతో శుక్రవారం ఆయన మాట్లాడుతూ కుటుంబ స్వార్థ రాజకీయాలకు ఫోన్ ట్యాపింగ్‌ను కేసీఆర్ వాడుకున్నారని విమర్శించారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద కుంభకోణమని తెలిపారు. ఫోరం ఫర్ బెటర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్ మాట్లాడుతూ కేంద్రం, రిజర్వ్ బ్యాంక్ అనుమతి లేకుండా ఇజ్రాయిల్ మిషనరీని తెప్పించుకోవడం మనీ ల్యాండరింగ్ కింద తీవ్రమైన నేరంగా పరిగణిస్తారని అన్నారు. సామాజిక వేత్త బొమ్మినేని పాపిరెడ్డి, సోమ రామ్మూర్తి, సతీష్ పాల్గొన్నారు.

### కాలం తెచ్చిన కరువు

హన్మకొండ: వర్షాలు లేక, కాలం కలిసి రాక కరువు పరిస్థితులు ఏర్పడితే.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ నాయకులు అనడం వారి అవివేకానికి, అజ్ఞానానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ గుగులోతు రవీందర్ నాయక్ తెలిపారు. అక్టోబర్ చివరి వరకు వర్షాలు పడాల్సి ఉండగా గత సంవత్సరం ఆగస్టు వరకు మాత్రమే కురిశాయని, ఆ తర్వాత వర్షాభావ పరిస్థితులు నెలకొనగా జలాశయాల్లో నీటి మట్టం తగ్గిందని ఒక ప్రకటనలో వివరించారు.

### కాంగ్రెస్.. ప్రజా ప్రభుత్వం

కాశిబుగ్గ: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన ఓ సిటీ వరంగల్ తూర్పు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల సమస్యలు వింటూ ఫిర్యాదులు స్వీకరించి పరిష్కరించారు.బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి 40వ డివిజన్ ఇన్‌చార్జ్ వోగిలిశెట్టి అనిల్‌కుమార్ కొండా మురళీధర్‌రావు సమక్షంలో పార్టీలో చేరారు.

**ఈద్గా అభివృద్ధికి కృషి చేయాలి**

ఖిలా వరంగల్: రంజాన్ ప్రార్థనలకు అనుకూలంగా ఉండేలా ఫోర్ట్ రోడ్డులోని ఈద్గా అభివృద్ధికి కృషి చేయాలని ఈద్గా సభ్యులు కోరారు. తూర్పు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ మురళీధర్‌రావును ఈద్గా అధ్యక్షుడు ఎంఏ.జబ్బార్, సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. చాంద్‌పాషా, మొహినొద్దీన్, సాబీర్ ఉస్సేన్ అలీ, షకీల్, అమ్జద్, సలాయొద్దీన్, ఆశ్రఫ్, అంకూస్, యాకూబ్, జానీ, మాషూక్ పాల్గొన్నారు.

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జీవన్‌గౌడ్‌కు శుభాకాంక్షలు



ఖిలా వరంగల్: వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన తీగల జీవన్‌గౌడ్‌ను పడమరకోటలోని స్వగృహంలో పలువురు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జీవన్‌కు విశ్వనాథకాలనీ అధ్యక్షుడు కర్నె రవీందర్, గణేష్‌నగర్ కాలనీ ప్రతినిధి గణేష్, సత్యసాయినగర్ కాలనీ ప్రతినిధి శ్రీనివాస్ గుప్తా, గోపా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మీనారాయణ, మండ శ్యామ్ పుష్పగుచ్ఛం అందజేశారు.

### అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి



వరంగల్ / కాశిబుగ్గ: వరంగల్ పోచమ్మమైదాన్‌లోని జకోటియా మాల్‌లో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులను ప్రభుత్వం ఆదుకోవాలని వరంగల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్, బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్‌రావు సూచించారు. మాల్‌ను శుక్రవారం సందర్శించి అగ్నిప్రమాదంలో జరిగిన నష్టాన్ని పరిశీలించి, వ్యాపారులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# వారధిగా మ్యారేజ్ బ్యూరోలు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి

హన్మకొండ: ప్రస్తుత యాంత్రిక జీవనంలో వివాహాలు కుదుర్చేందుకు మ్యారేజ్ బ్యూరోలు వారధిగా పనిచేస్తున్నాయని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో న్యూ తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ ఐదో వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తమ పిల్లలకు వివాహాలు చేయాలనుకునే తల్లిదండ్రులకు మ్యారేజీ బ్యూరోలు మంచి వేదికగా ఉపయోగపడుతున్నాయని చెప్పారు. అనంతరం మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్, జక్కుల రవీందర్, నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, న్యూ తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు బొబ్బిలి లక్ష్మి, చైర్మన్ బొబ్బిలి శైనిష్ కుమార్, ప్రధాన కార్యదర్శి నంగునూరు యాకయ్య, కోశాధికారి మనుకుంట్ల మోహన్, ప్రతినిధులు పూసల శ్రీనివాస్, బూర శ్రీనివాస్, పోతురాజు తిరుమల్‌రావు, కలువల రాజమౌళి, మనోహర్ పాల్గొన్నారు.

## నేటి నుంచి అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

కరీమాబాద్: గణేష్‌నగర్‌లో శనివారం నుంచి సోమవారం వరకు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహించనున్నట్లు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరు శ్రీనివాసరావు, సుతారి రాజులు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో చిన్నాల రాధాకిషన్, గుగులోతు విజయ్, సారంగం, రంజిత్, రవీందర్, రవిబాబు, లక్ష్మినారాయణ, అశోక్, రాకేష్, శ్రీనివాస్, సాంబయ్య, కొమురెల్లి, సుమన్, రవి, కిరణ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి దిష్టిబొమ్మ దహనం



హన్మకొండ: బీఆర్ఎస్ ద్వారా రాజకీయ పదవులు అనుభవించి కాంగ్రెస్‌లో చేరేందుకు యత్నిస్తున్నారంటూ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీరుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈమేరకు హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం ఆవరణలో ఆయన దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు నయీమొద్దీన్, పులి రజనీకాంత్, జోరిక రమేష్, చాగంటి రమేష్‌తో పాటు నాయకులు, క్యారకర్తలు పాల్గొన్నారు.

## రేపు 'ఒకే దేశం.. ఒకే విధానం'పై సెమినార్

విద్యారణ్యపురి: ప్రజ్ఞాభారతి వరంగల్ శాఖ ఆధ్వర్యంలో ఒకే దేశం.. ఒకే విధానం అనే అంశంపై హనుమకొండలోని వాగ్దేవి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఈనెల 31న ఉదయం సెమినార్ నిర్వహించనున్నట్లు ప్రజ్ఞాభారతి కన్వీనర్ ప్రొఫెసర్ రామ్‌గోపాల్‌రెడ్డి, కోకన్వీనర్ బుచ్చిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెమినార్‌కు ప్రజ్ఞాభారతి తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రభాకర్ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు.

# రైల్వే కార్మికుల మానసికోల్లాసానికి కృషి


ఎల్ఈడీ టీవీని ప్రారంభిస్తున్న సభ్యులు

కాజీపేట రూరల్: కాజీపేట రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్ సభ్యులైన రైల్వే కార్మికుల మానసికోల్లాసానికి ఇన్‌స్టిట్యూట్ కమిటీ కృషి చేస్తోందని కమిటీ సెక్రటరీ దేవులపల్లి రాఘవేందర్ తెలిపారు. రైల్వే జనరల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎల్ఈడీ టీవీని రైల్వే ఇన్‌స్టిట్యూట్ సీనియర్ సభ్యుడు రాజన్న చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ టీవీ సౌకర్యంతో సభ్యులకు అమెజాన్, నెట్‌ఫ్లిక్స్, ఆహా, యూట్యూబ్‌లలో వచ్చే కొత్త సినిమాలు, సీరియళ్లను వీక్షించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఇన్‌స్టిట్యూట్ జాయింట్ సెక్రటరీ ఎం.రాజయ్య, ట్రెజరర్ జి.రాజేశ్వర్‌రావు, కమిటీ సభ్యులు ధరావత్ రఘు, సుంచు ప్రశాంత్, పి.రవికిరణ్, ఎస్.ప్రవీణ్, లక్ష్మీనారాయణ, జిలాని, నరహరి, మల్లయ్య, గౌస్‌పాషా, రాజన్‌బాబు, యాకయ్య, రఫీ, జి.నాగరాజు, రాజేంద్రప్రసాద్, ఇన్‌స్టిట్యూట్ బాయ్స్ అమర్‌నాథ్, సాంబయ్య, నాగరాజు, అనిల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం దృష్టికి ప్రైవేట్ స్కూళ్ల సమస్యలు


మాట్లాడుతున్న వడుప్సా ప్రతినిధులు

దేశాయిపేట: వరంగల్ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూళ్ల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తామని వడుప్సా అధ్యక్ష, కార్యదర్శులు బొల్లం కనకయ్య, జన్ను విలియమ్స్, కోశాధికారి బలవారి సుధీర్ అన్నారు. దేశాయిపేట రోడ్డులోని ఒక పాఠశాలలో శుక్రవారం జరిగిన వడుప్సా సమావేశంలో వారు మాట్లాడారు. వరంగల్ జిల్లా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశాన్ని ఈనెల 30వ తేదీ పైడిపల్లిలోని నలంద ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు రాబోవు కాలంలో విద్యార్థులకు మంచి విద్యను అందించేందుకు కార్యాచరణ రూపొందిస్తామన్నారు. సమావేశంలో వడుప్సా వరంగల్ డివిజన్ చీఫ్ అడ్వైజర్, ఎస్.సుధాకర్, అడ్వైజర్ వై.విద్యాసాగర్, వైస్ ప్రెసిడెంట్ ఎస్.రాజు, జాయింట్ సెక్రటరీ మహమ్మద్ నసీరుద్దీన్, అకడమిక్ కన్వీనర్ ఆర్.అశోక్ కుమార్, ఈసీ మెంబర్లు ఎండి.ఇనాయత్, ఎస్.శశిధర్ రెడ్డి, టి.వెంకటేశ్వర్లు, ఎస్‌డి.సమీర్ అహ్మద్, ఎస్.మురళి పాల్గొన్నారు.

# బ్యాంక్ ఆడిట్‌పై అవగాహన సదస్సు


సదస్సులో జ్యోతి ప్రజలన చేస్తున్న సీఏలు

వరంగల్ చౌరస్తా: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో వరంగల్ హంటర్ రోడ్డులోని ఐసీఏఐ కార్యాలయంలో బ్యాంక్ ఆడిట్‌పై శుక్రవారం అవగాహన సదస్సు జరిగింది. సీఏ భగవాన్ దాస్ అధ్యక్షతన జరిగిన సదస్సులో హైదరాబాద్‌కు చెందిన సీఏలు తోటపల్లి విజయ్, వేణుగోపాల్ హాజరై బ్యాంక్ ఆడిట్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. టెక్నాలజీ ఉపయోగించుకోవడం వల్ల చాలా త్వరగా ఆడిట్ జరుగుతుందని తెలిపారు. వరంగల్ బ్రాంచ్ చైర్మన్ సీఏ భగవాన్ దాస్ మాట్లాడుతూ దేశంలోని సీఏల ఆడిట్ నిర్వహణ ఇతర నిపుణులకు ఆదర్శనీయంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాదారపు సుజిత్, రాయబారపు హరికృష్ణ, సీఏలు తోట కరుణాకర్, చంచల్ అగర్వాల్, రాజేష్ బజాజ్, వంశీకృష్ణ, పరమేష్, భరత్, సాయి బిందు పాల్గొన్నారు.

# గుడిసెవాసుల ప్రతినిధిని కొట్టారని ఆందోళన


పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న గుడిసెవాసులు

ఖిలా వరంగల్: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ ఎదుట జక్కలొద్ది గుడిసెవాసులు ధర్నా నిర్వహించారు. కాలనీ నాయకుడు రామ సందీప్‌పై పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేసి విచక్షణ రహితంగా కొట్టారని గుడిసెవాసులు ఆరోపించారు. ఇటీవల శంభునిపేటలోని ఓ బార్ షాపు ఎదుట జక్కలొద్ది గుడిసెవాసులు రెండు వర్గాలుగా వీడి దాడులు చేసుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు రామ సందీప్‌పై కేసు నమోదైంది. ఈక్రమంలో రామ సందీప్‌ను పోలీసులు విచక్షణ రహితంగా కొట్టారని ఆరోపిస్తూ శుక్రవారం రాత్రి వరంగల్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్ ఎదుటకు జక్కలొద్ది గుడిసెవాసులు, మహిళలు ధర్నాకు దిగారు. గుడిసెవాసుల ప్రతినిధులతో ఇన్‌స్పెక్టర్ మల్లయ్య మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. కాగా, ఈ విషయమై సీపీకి ఫిర్యాదు చేస్తామని గుడిసెవాసులు తెలిపారు.

# కార్యకర్తలను కాపాడుకుంటాం..


ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

వరంగల్: కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు కాంగ్రెస్‌లో శుక్రవారం చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలోని విలీన గ్రామాలను వరంగల్ నగరంతో సమానంగా అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు పిట్ట నగేష్, కోశాధికారి ఆర్యూర్ కుమార్, నాయకులు ఈర్ల రాజు, ఎండి.నజీమా, ఓర్సు అంజయ్య, ఉబిది సారంగం, కస్తూరి భరత్, జక్కుల ప్రశాంత్, కొమ్ము వినయ్, పిట్ట సుధీర్, సాయి, రేవతి, కోమల, తదితరులు ఉన్నారు.

# దాతృత్వం చాటుకున్న వైద్యుడు


రోగిని పరామర్శిస్తున్న డాక్టర్ సుధీర్

హసన్‌పర్తి: శస్త్ర చికిత్సకు చిల్లీ గవ్వలేని ఓ నిరుపేద యువకుడికి ఉచితంగా ఆపరేషన్ చేసి ఓ వైద్యుడు తన దాతృత్వం చాటు చాటుకున్నాడు. 56వ డివిజన్ గోపాలపురం కాంతయ్యనగర్‌కు చెందిన కందుకూరి మహేష్ అనే యువకుడు రెండేళ్ల క్రితం జరిగిన ఓ ప్రమాదంలో గాయపడ్డాడు. కాలు ఎముక విరగడం వల్ల వైద్యులు ఆపరేషన్ చేసి లోపల రాడ్ అమర్చారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించకపోవడంతో రాడ్‌ను తొలగించలేదు. కాలక్రమేణ కాలుకు ఇన్‌ఫెక్షన్‌కు సోకింది. మహేష్ పరిస్థితిని కాంగ్రెస్ నాయకుడు కొంక హరిబాబు దృష్టికి కాలనీకి చెందిన ఇమ్మడి రాజీవ్, ఇమ్మడి సుందర్ తీసుకెళ్లారు. ఈ విషయాన్ని హరిబాబు వివరించగా మహేష్‌కు ఉచితంగా ఆపరేషన్ చేయడానికి ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ కంచర్ల సుధీర్ ముందుకు వచ్చి శుక్రవారం ఆపరేషన్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కంచర్ల సుధీర్‌కు బాధితుడి కుటుంబసభ్యులతో పాటు హరిబాబు కృతజ్ఞతలు తెలిపారు.

## సంక్షిప్తంగా

**బైక్ మెకానిక్‌ల సంక్షేమానికి కృషి చేయాలి**

ఖిలా వరంగల్: టూవీలర్ మెకానిక్‌ల సమస్యలను తక్షణమే పరిష్కరించి, వారి సంక్షేమానికి కృషి చేయాలని తెలంగాణ ఆల్ టూవీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎండి.జాఫర్ కోరారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని శుక్రవారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 8,600ల మంది నిరుద్యోగులు టూవీలర్ మెకానిజాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో నాగరాజు, ఆడెపు శంకర్, శ్రీనివాస్ యాదవ్, కాసిం, విక్రమ్, స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ప్రశ్నించేతత్వాన్ని అలవర్చుకోవాలి**

విద్యారణ్యపురి: విద్యార్థులు చదువుతోపాటు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై ప్రశ్నించేతత్వాన్ని కూడా అలవర్చుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి సూచించారు. హనుమకొండలోని పార్టీ కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ 2024 డైరీని శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు గొడుగు వెంకట్, తిరుపతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మంద శ్రీకాంత్, స్టాలిన్, జస్వంత్, సాయికుమార్ పాల్గొన్నారు.

**యూనివర్సిటీల అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి**

కేయూ క్యాంపస్: రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోని 1,445 మంది కాంట్రాక్టు లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోథ్, బాధ్యులు కోరారు. ఈమేరకు హనుమకొండలో తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మహ్మద్ రియాజ్‌ను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు ఆర్‌డీ.ప్రసాద్, మధుకర్, చీకటి శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**కల్లుగీత పరపతి సంఘం ఎన్నిక**

కాజీపేట: కాజీపేట మండలం తరాలపల్లి గ్రామ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం గౌడ పరపతి సంఘం నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో అధ్యక్ష, కార్యదర్శులుగా గంగపురం వేణు గౌడ్, కోళ్ల నాగరాజు, ఉపాధ్యక్షులుగా బైరి శ్రీనివాస్, కార్యదర్శిగా దుబ్బక సురేష్, ప్రచార కార్యదర్శిగా బండి అజయ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

**టీడీపీ ఆవిర్భావ దినోత్సవం**

కాజీపేట / కాజీపేట రూరల్: టీడీపీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని వరంగల్ పార్లమెంట్ అధ్యక్షుడు అర్చనపెల్లి విద్యాసాగర్ రావు ఆధ్వర్యంలో కాజీపేటలో శుక్రవారం నిర్వహించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**బీజేపీ ఎంపీ అభ్యర్థి అరూరికి సన్మానం**

కాజీపేట: బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్‌ను ప్రశాంత్‌నగర్ కాలనీలో నాయకులు శుక్రవారం సన్మానించారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు చిర్ర నర్సింగ్ గౌడ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించారు. రానున్న ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు.

**బీజేపీ బూత్ కమిటీ సమావేశం**

ఖిలా వరంగల్: వరంగల్ 33వ డివిజన్ పెరకవాడలో ముత్తినేని శ్రీనివాస్ అధ్యక్షతన బీజేపీ బూత్ కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్యఅతిథిగా బీజేపీ డివిజన్ ఇన్‌చార్జ్ బైరి శ్యామ్ హాజరై మాట్లాడారు. బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

# హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్‌కు విశేష స్పందన


ఎగ్జిబిషన్‌లో షాపింగ్ చేస్తున్న మహిళలు

హన్మకొండ చౌరస్తా: హనుమకొండలోని అశోకా హోటల్ ఎదురుగా ఉన్న మున్సిపల్ మైదానంలో ఏర్పాటు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్, హ్యాండీ క్రాఫ్ట్ షాపింగ్ ఎక్స్‌పో.. నగర వాసులను విశేషంగా ఆకట్టుకుంటోంది. దేశంలో పేరెన్నిక గల బెంగాలీ కాటన్ చీరలు, జైపూర్ స్టోన్ జ్యువెల్లరీ, షారన్‌పూర్ ఉడెన్ ఫర్నిచర్, బగల్‌పురి సిల్క్, యూపీ బెడ్ షీట్లు, ఖాదీ వస్త్రాలు, కొండపల్లి బొమ్మలు, చెన్నపట్నం ఉడెన్ బొమ్మలు, మైసూర్ అగర్‌బత్తులు, ఖురేషియా వర్క్ క్రాకరీ వస్తువులు, ఇమిటేషన్ జ్యువెల్లరీ ఉత్పత్తులు ప్రదర్శనలో ఉన్నట్లు నిర్వాహకుడు కైజర్ తెలిపారు. ఈనెల 31వ తేదీ వరకు ఎగ్జిబిషన్ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# ప్రైవేట్ విద్యాసంస్థల ఇష్టారాజ్యం



విద్యారణ్యపురి: ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వివిధ విద్యాసంస్థలు ఇంటర్‌లో ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటున్నాయని యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి మాదం తిరుపతి విమర్శించారు. హనుమకొండలో శుక్రవారం నిర్వహించిన యూఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఇంటర్ సెకండియర్ తరగతులు ఇప్పుడే నిర్వహించవద్దని ప్రభుత్వం చెప్పినప్పటికీ కొన్ని విద్యాసంస్థలు పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. సమావేశంలో యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్‌నాయక్, అధ్యక్షుడు రాకేష్, బాధ్యులు ప్రశాంత్, నిఖిల్, శ్రీనివాసులు, మహేష్, రాకేష్‌కుమార్, సాయికుమార్, అరుణ్ పాల్గొన్నారు.